

**శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామంలో సందడి**

- బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట
- హెూమాలు, దీపోత్సవాలు, ప్రత్యేక పూజలతో మార్మోగుతున్న గ్రామం

# కొండ వనమాలకు ఆధ్యాత్మిక శోభ

## వారి కుల దైవాల విగ్రహ ప్రతిష్టా మహెూత్సవాలు షురూ..



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

రియల్ ఎస్టేట్ రంగంలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుని వేలాది మంది నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్తును అందించిన శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన కొండ వనమాల ఆధ్యాత్మిక శోభతో తులతూగుతోంది. శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దీంతో కొండ వనమాల గ్రామంలో వివిధ కులదైవాల విగ్రహ ప్రతిష్టా మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుండటంతో గ్రామం మొత్తం ఆద్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రధానంగా ప్రత్యేక హెూమాలు, దీపోత్సవాలు, ప్రత్యేక పూజలతో గ్రామం మొత్తం మార్మోగుతోంది. ఇందుకు సంబంధించి శ్రీబాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి వెల్లడించిన వివరాల ప్రకారం...ఇప్పటికే కొండ వనమాల గ్రామంలో ఇప్పటికే వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి, సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు అట్టహాసంగా ప్రారంభమైనట్లు వత్సవాయి రవి తెలిపారు.

వేద పండితుల ఆశీర్వచనాలు, వేద మంత్రోచ్చారణలు, గ్రామం మొత్తం బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల రాకతో కొండ వనమాలలో పండుగ శోభ సంతరించుకోవడం గమనార్హం. అందులో భాగంగా సోమవారం గౌడ కులస్తులందరూ మాలధారణ ధరించటంతో పాటుగా విగ్రహాలు ఊరేగింపు, గౌడ పురాణం, కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం, గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం, గణపతి హెూమం కంతమహేశ్వర స్వామి సురమాంబ దేవి హెూమం కుంకుమ పూజ దీపోత్సవం జరుగునని తెలియజేశారు.





**బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట**

కొండ వనమాల గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న వారి కుల దైవాల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలకు సంబంధించి పూర్తి వివరాలను వత్సవాయి రవి మీడియాకు తెలిపారు. కాగా బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునుంది. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామదేవతల పూజ, బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్టతంతూ ముగుస్తుందని ఆయన తెలిపారు. కాగా గౌడ కులస్తులందరినీ ఏకతాటిపైకొచ్చి ఉమ్మడిగా పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవడాన్ని బట్టి ఆ గ్రామ పెద్దలు అంతా వత్సవాయి రవికి అభినందనలు తెలియజేస్తున్నారు.

